సీఎం జగన్‌తో విప్లవాత్మక మార్పులు



పామూరులో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ, నాయకులు



నల్లమడుగులలో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో, వైఎస్సార్ సీపీ నాయకులు



కనిగిరిలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్, తదితరులు

కనిగిరి రూరల్: సచివాలయ వ్యవస్థను తీసుకురావడం ద్వారా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని కనిగిరి మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని 10వ సచివాలయంలో బుధవారం కౌన్సిలర్లు పులి శ్రీనివాసులరెడ్డి, దేవకి రాజీవ్ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సీహెచ్ సాల్మన్, పెరుగు మురళీకృష్ణ మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వార పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరినీ జల్లెడ పట్టి మరీ సంక్షేమ పథకాలు అందజేయడం జరిగిందన్నారు. తొలుత పార్టీ జెండా ఆవిష్కరించి సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్, ఆర్.మాణిక్యరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, డాక్టర్ రసూల్, భారతి, నాగూర్‌బీ, కిషోర్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో సంక్షేమ ఫలాలు : ఎంపీపీ, జెడ్పీటీసీ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్నాల సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో లబ్ధి చేకూరిందని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి అన్నారు. కనిగిరి మండలంలోని గోసులవీడు సచివాలయంలో సర్పంచ్ గోవిందరెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి అధ్యక్షతన బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దాసరి నారాయణ, ముప్పూరి నాగరాజు, పూజల చెంచమ్మ, ఎం.సుబ్బమ్మ, పెద్ద వెంకటయ్య, నూకతోటి రమేష్, రామకృష్ణ సైదులు తదితరులు పాల్గొన్నారు. తొలుత సంక్షేమ పథకాల డిస్‌ప్లేను ప్రారంభించి ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధి గురించి వివరించారు.

దాసరిపల్లి సచివాలయంలో...

హనుమంతునిపాడు: ప్రతి ఇంటా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, గ్రామ సర్పంచ్ యూత్ అధ్యక్షుడు భవనం కృష్ణారెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. బుధవారం దాసరిపల్లి సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన దేశానికే ఆదర్శనీయమన్నారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 33 సంక్షేమ పథకాలకు ఖర్చు చేసిన నిధులు, లబ్ధిదారుల వివరాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, గ్రామ సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, నోడల్ అధికారి ఈవోపీఆర్డీ షేక్ షరీఫ్, గృహసారధుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, రైతు సంఘ మండల అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, మాజీ సర్పంచ్ కొండపురెడ్డి నారాయణరెడ్డి, కుందురు నారాయణరెడ్డి, కార్యదర్శి రమణయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో అర్హులందరికీ పథకాలు...

సీఎస్ పురం (పామూరు): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీడీవో సీహెచ్ రామచంద్రరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య అన్నారు. మండలంలోని నల్లమడుగులలో బుధవారం సర్పంచ్ సూరిపోగు రాజమ్మ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈవోఆర్డీ కే సుందర రామయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, బ్రహ్మారెడ్డి, ఎస్.శ్రీలక్ష్మి, ఎస్.ఆంథోనమ్మ, ఆంథోని, సచివాలయ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, హుస్సేన్, పీఎస్ మహేష్, విజయ్, వెంకటనాయుడు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జనం బాగుండాలంటే జగనే సీఎంగా ఉండాలి...

వెలిగండ్ల: జనం బాగుండాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాలని వైఎస్సార్ సీపీ నాయకుడు వై.నాగూర్‌యాదవ్ అన్నారు. మండలంలోని కంకణంపాడు సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల బోర్డు, వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ విమలమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాయకులు టి.దేవసహాయం, యెలికె రమణయ్య, కె.వెంకట్రామయ్య, యెలికె నారాయణ, గంజి రవీంద్ర, మారం వెంకటేశ్వరరెడ్డి, సోమయ్య, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జనరంజక పాలన జగనన్నకే సాధ్యం...

పామూరు: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జనరంజక పాలన అందిస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. నాలుగో సచివాలయం పరిధిలో బుధవారం సర్పంచ్ అల్లూరి రాగమ్మ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.వి.పాలెం సెంటర్‌లో పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, పార్టీ పట్టణ అధ్యక్షుడు చాంద్‌బాషా, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, మాజీ వైస్ ఎంపీపీ రాంబాబు, ఎంపీటీసీ షేక్ అబ్దుల్, కో ఆప్షన్ నాయబ్‌రసూల్, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖాదర్‌బాషా, పార్టీ మహిళాధ్యక్షురాలు జమీలా, పద్మ, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, చింతం బాలిరెడ్డి, చల్లా సుబ్బారావు, సలీం, శ్రీరాం శ్రీను, నాయబ్, మద్దెల హరీష్, పలువురు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

మర్రిపూడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును చూసి రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఎంపీపీల సంఘ జిల్లా అధ్యక్షుడు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి కోరారు. బుధవారం జువ్విగుంట సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగనన్న కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.19.66 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు. ఈఓఆర్డీ సాంబశివరావు, ఎంపీటీసీ కె.బ్రహ్మారెడ్డి, సర్పంచ్‌లు కె.భాస్కర్, నరసింహారావు, ఇనుకొల్లు మాదిరెడ్డి, మాచేపల్లి నాగయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీను, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టంగుటూరు: టంగుటూరు-4వ సచివాలయం పరిధిలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపంలో రూ.28.57 కోట్లు అందించినట్లు ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ పేర్కొన్నారు. రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, ఎంపీడీఓ రత్నజ్యోతి, ఈఓఆర్డీ నర్రా జగదీష్‌బాబు, సచివాలయ కన్వీనర్లు పిలిచర్ల కోటిరెడ్డి, పమిడి హరికృష్ణ, షేక్ ఆషాబి, ముద్రగడ్డ రాజశేఖర్, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలోని కె.అగ్రహారం సచివాలయం పరిధిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు రూ.14.33 కోట్లు ఖర్చు చేసినట్లు జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సంక్షేమ లబ్ధి బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పల్లపోలు బాలకోటిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ కల్పన, సర్పంచులు ఎస్‌కే చినమస్తాన్, మార్తల వెంకటేశ్వరరెడ్డి, ముత్తంగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండలంలోని చింతలపాలెంలో సంక్షేమ, అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు రూ.20.55 కోట్లు వెచ్చించినట్లు ఎంపీపీ బెల్లం నిర్మల, మాజీ ఎంపిపి బెల్లం సత్యన్నారయణ వెల్లడించారు. మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, మండల కన్వీనర్ బత్తిన మనోహర్, సర్పంచ్ వేల్పుల హరిబాబు, కసుకుర్తి సుబ్బరాయుడు, బెల్లం నాయుడు, ఎంపీడీఓ కె.జలజాక్షి, నోడల్ అధికారి అంజలీదేవి తదితరులు పాల్గొన్నారు.



దాసరిపల్లిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మాజీ ఎంపీపీ బలరామిరెడ్డి



జువ్విగుంటలో సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి



టంగుటూరు సచివాలయం-4లో మాట్లాడుతున్న పుట్టా వెంకట్రావు

సింగరాయకొండ: మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం-4 పరిధిలో సంక్షేమ, అభివృద్ధి పనులకు రూ.21.34 కోట్లు ఖర్చు చేసినట్లు సర్పంచ్ తాటిపర్తి వనజ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, మండల జేసీఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, షేక్ సలీంబాషా, గ్రామ సచివాలయ కన్వీనర్ ప్రసాద్ పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని చిన్నకండ్లగుంట సచివాలయ పరిధిలో సంక్షేమ, అభివృద్ధి పనులకు రూ.15.16 కోట్లు ఖర్చు చేసినట్లు సర్పంచ్ షేక్ వన్నూరు తెలిపారు. ఈఓ చలపతిరావు, గ్రామ సచివాలయ సెక్రటరీ శ్రీదేవి, ప్రజలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ కృష్ణారావు

హనుమంతునిపాడు: పక్కా ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయించాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ కృష్ణారావు సూచించారు. బుధవారం 14 సచివాలయాల ఇంజినీర్ అసిస్టెంట్లు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 531 ఇళ్లకుగానూ 41 ఇళ్లు మాత్రమే పూర్తయినట్లు తెలిపారు. 213 ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఇంకా 278 మంది లబ్ధిదారులు పనులు ప్రారంభించలేదన్నారు. త్వరగా పనులు మొదలుపెట్టించాలన్నారు. కార్యక్రమంలో ఇంజినీర్ అసిస్టెంట్లు, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మెరుగైన వైద్యం

జరుగుమల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో ప్రతి ఇంటికీ వైద్య సేవలు అందిస్తున్నామని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె.కావ్య పేర్కొన్నారు. మండలంలోని కె.బిట్రగుంట సచివాలయ పరిధిలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 71 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. డాక్టర్ కావ్య మాట్లాడుతూ.. వర్షాకాలంలో ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎంపీహెచ్‌ఎస్ తిరుపతమ్మ, హెచ్‌ఎస్ చంద్రశేఖర్, ఏఎన్ఎం జయభారతి, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీనాథ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బీటీఏ సభ్యత్వ నమోదు ప్రారంభం



సభ్యత్వ నమోదులో పాల్గొన్న బీటీఏ నాయకులు

కనిగిరి రూరల్: బీటీఏ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుధవారం కనిగిరిలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా బీటీఏ జిల్లా అధ్యక్షుడు దద్దాల శ్రీనివాసుల యాదవ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేసేది బీటీఏ ఒక్కటేనన్నారు. కార్యక్రమంలో బీటీఏ నాయకులు ఎం.ప్రేమ్‌కుమార్, జీ రంగారావు, వెంగయ్య, టీఐ ప్రతాప్, వై.సునీల్, సీహెచ్ సుబ్బారావు, ఏజే సెల్వకుమార్ తదితరులు పాల్గొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువాజీపేట, వంగపాడు, పాతపాడు, చీర్లదిన్నె, గొల్లపల్లి తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో జరిగింది.

ఉన్నత భవితకు పుస్తక పఠనం దోహదం



టంగుటూరులో పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు

జరుగుమల్లి: విద్యార్థులు గ్రంథాలయాల్లో పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకుని ఉన్నత పదవులు అధిరోహించాలని ఎంఈఓ-2 డోలా శ్రీనివాసరావు సూచించారు. జాతీయ వారోత్సవాల్లో భాగంగా జరుగుమల్లి గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 మాట్లాడుతూ.. పుస్తక పఠనం జీవితంలో ఎదిగేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో గ్రంథపాలకురాలు లక్ష్మీ నరసమ్మ, జరుగుమల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పీఈటీ టి.ప్రసాద్, ప్రత్యేక ఉపాధ్యాయులు సంజీవరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

టంగుటూరు: స్థానిక శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ గుమ్మడి వర్ధనరాజు ఆధ్వర్యంలో బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలపై ఆయుర్వేద వైద్యురాలు ప్రియాంక అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పుస్తకాలు చదివించారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గోశాల ప్రారంభం



గోశాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

సింగరాయకొండ: పాతసింగరాయకొండలో వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం దాత, ఆర్యవైశ్య సంఘ నాయకుడు కొత్తూరి శ్రీరంగనాయకులు సహకారంతో రూ.3 లక్షలతో నిర్మించిన గోశాలను బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సేవ చేయడంలో ఆర్యవైశ్యులకు వారికి వారే సాటి అని, గోవులను పూజించడంలోనూ ముందుంటారని కొనియాడారు. దాత శ్రీరంగనాయకులు మాట్లాడుతూ.. గోశాల నిర్మాణానికి తనకు అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పామర్తి మాధవరావు, ప్రధాన అర్చకుడు ఉదయగిరి వెంకట శేష లక్ష్మీనరసింహాచార్యులు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

సీడీయం సేవలను సద్వినియోగం చేసుకోవాలి



కెనరా బ్యాంక్ సీడీయంను ప్రారంభిస్తున్న మేనేజర్ వెంకటేశ్వరరావు

పామూరు: కెనరా బ్యాంక్ సీడీయం (క్యాష్ డిపాజిట్ మెషిన్) సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆ బ్యాంక్ మేనేజర్ గంటా వెంకటేశ్వరరావు కోరారు. మండల కేంద్రమైన పామూరులోని నెల్లూరు రోడ్డులో ఏర్పాటు చేసిన సీడీయం మెషిన్ సేవలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేందుకు సీడీయం సేవలు ప్రారంభించడం జరిగిందన్నారు. దీని ద్వారా 24 గంటలు నగదు డిపాజిట్‌తో పాటు నగదు విత్‌డ్రా చేసుకునే సౌకర్యం ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా బ్యాంకు ద్వారా రుణాలు తీసుకున్న వారు సకాలంలో తిరిగి చెల్లించి మళ్లీ రుణాలు పొందాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

సక్రమ ఓటరు జాబితాకు కృషి



తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్టర్ పోస్టుకు కవర్లు సిద్ధం చేస్తున్న బీఎల్‌ఓలు

సింగరాయకొండ: ఇటీవల ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను అనుసరించి తప్పులు లేని కచ్చితమైన జాబితాను సిద్ధం చేయడానికి కృషి చేస్తున్నట్లు తహసీల్దార్ సీహెచ్ ఉష తెలిపారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఓటరు జాబితాపై బీఎల్‌ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ ఉష మాట్లాడుతూ.. ఇటీవల పోలింగ్ కేంద్రాల వద్ద బీఎల్‌ఓలు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో కొత్త ఓటుకు 619 మంది, చనిపోయిన వారిని తొలగించడానికి 413 మంది, జాబితాలో తప్పుల సవరణకుగాను 1,243 మంది దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. మండలానికి చెందిన 250 మంది ఓటర్లు ఇతర ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగి ఉన్నట్లు గుర్తించామని, వారికి ఎక్కడ ఓటు ఎక్కడ కావాలో రిజిస్టర్ పోస్ట్ లెటర్ పంపిస్తున్నామని తెలిపారు. వారి ఎంపిక మేరకు అదనపు ఓటు తొలగిస్తామని స్పష్టం చేశారు.

వైభవంగా నారాయణస్వామి రథోత్సవం



రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఆలయ చైర్మన్, ఈవో, నాయకులు

పామూరు: ధర్మప్రచార వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన పామూరులో మదనవేణుగోపాలస్వామి ఆలయం వద్ద నుంచి సీఎస్ పురం మండలం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో బుధవారం స్వామివారి ధర్మప్రచార రథోత్సవం ప్రారంభమైంది. ఆలయ చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈవో జి.రమణారెడ్డి స్థానిక నాయకులతో కలిసి రథాన్ని లాగి ఉత్సవాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సౌభాగ్యం, సనాతన ధర్మప్రచారం, ఆలయ సంస్కృతి, సంప్రదాయాల వ్యాప్తికోసం ధర్మప్రచార రథోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మదనవేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ గుర్రం వెంకటేశ్వర్లు, పసుపులేటి రఘురాం, మంచికంటి మధు, వెంకట్రావు, గుత్తి రాజా, పలువురు భక్తులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



సామూహిక గ్రంథపఠనం చేస్తున్న విద్యార్థులు

పీసీ పల్లి: గ్రంథాలయాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ సుభాన్ కోరారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని పెదయిర్లపాడు పాఠశాలలో విద్యార్థులకు బుధవారం గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి వివరించారు. సామూహికంగా గ్రంథాల పఠనం నిర్వహించారు. కార్యక్రమంలో పీవీకే నాగేశ్వరరావు, పీ ప్రసాద్, పీ కృష్ణప్రాద్, కే శ్రీనివాసరావు, కే తిరుపతయ్య, శైలజ, సుభాషిణి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు



శివాలయం ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: కార్తీకమాసం సందర్భంగా స్థానిక కొండపై కొలువై ఉన్న శ్రీ విజయ మార్తండేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. గుడికి వెళ్లే దారిలో అపరిశుభ్రత లేకుండా తక్షణమే శానిటేషన్ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పైపులైన్ లీకేజీలు లేకుండా తక్షణ మరమ్మతులు చేపట్టాలని ఎమ్యూనిటీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షుడు గొంట్లా మల్లికార్జున, వైఎస్సార్ సీపీ నాయకుడు అరుణోదర్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ బొట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాలపై దీక్షను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఈశ్వరయ్య, రవీంద్రనాథ్

కనిగిరి రూరల్: కృష్ణా జలాల పునఃపంపిణీ, కరువుపై ఈ నెల 20, 21 తేదీల్లో విజయవాడలో నిర్వహించనున్న 30 గంటల దీక్షను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్ కోరారు. స్థానిక దర్శి చెంచయ్య భవన్‌లో బుధవారం దీక్షకు సంబంధించిన గోడపత్రికలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, పార్టీ నాయకులు వై.రవీంద్రబాబు, ఆర్.రామకృష్ణ, జీపీ రామారావు, గుజ్జుల బాలిరెడ్డి, ఎస్‌కే గులాం హుస్సేన్, పందిటి మోహన్, మీరావలి, రఘునాథరెడ్డి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్ ఏఈఈ రామకృష్ణపై చర్యలు తీసుకోవాలి

సీఎస్ పురం (పామూరు): మండలంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి రావాల్సిన బిల్లులకు కమీషన్ ఇవ్వలేదనే నెపంతో ఎంబుక్ చేయకుండా ఇబ్బందులు పెడుతున్న పీఆర్ ఏఈఈ రామకృష్ణపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ నాయకురాలు, మండల వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వైస్ ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామ పంచాయతీ బిల్డింగ్ పూర్తయి 6 నెలలు అయిందన్నారు. అదేవిధంగా రేగులచలక సచివాలయ భవనం పూర్తయి 6 నెలలు పూర్తయినా ఎంబుక్ చేయకుండా లంచాలిస్తేగానీ చేయనని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారన్నారు. కమీషన్ ఇస్తే మాత్రం చేయని పనులకు కూడా ఎంబుక్‌లు చేస్తూ ఏఈఈ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. 2022 సంవత్సరంలో చేసిన ఎంబుక్‌లకు సంబంధించి విచారణచేస్తే ఆయన చేసిన అక్రమాలు బయటపడతాయన్నారు. ఇటీవల అయ్యలూరివారిపల్లె గ్రామంలో టెండర్‌వర్క్ మంజూరైనా టెండర్ వేసేవారికి తెలియజేయకుండా ఆ వర్క్ రద్దవడానికి కారణమయ్యాడన్నారు. అక్రమాలకు పాల్పడటంతో పాటు విధుల్లో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ఏఈఈ రామకృష్ణపై తక్షణం చర్యలు తీసుకోవాలని, దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని వైస్ ఎంపీపీ తెలిపారు.

నరసింహస్వామి ఆలయంలో డీఆర్‌ఓ పూజలు

సింగరాయకొండ: పాతసింగరాయకొండలోని వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బుధవారం సాయంత్రం జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు ఉదయగిరి వెంకట శ్రీ లక్ష్మీనరశింహాచార్యులు ఆలయ మర్యాదలతో డీఆర్వో శ్రీలతను సత్కరించారు. ఆర్ఐ ప్రవీణ్, వీఆర్ఓ బలరామిరెడ్డి పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కందుకూరు -2 బ్రాంచ్
ఇండేన్ గ్యాస్ కంపెనీ దగ్గర, కందుకూరు-523279. ఫోన్ నెం.8341356881
ఇ మెయిల్ : Ubin0803049@Unionbankofindia.Bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

వీరి నుండి: తేది.06-11-2023

శ్రీ కె గోపన్న, చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందుకూరు - 2 బ్రాంచ్ తరఫున SARFAESI యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద

దిగువ వారికి

ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) :

1) మెస్సర్స్ శ్రీ వినాయక గ్రానైట్స్, మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ దివి వెంకట శేషయ్య, తండ్రి. దివి వెంకట సుబ్బయ్య, సర్వే నెం.1974సి, మహదేవపురం గ్రామం, కందుకూరు మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా-523105.
2) శ్రీ దివి వెంకట శేషయ్య, తండ్రి. దివి వెంకట సుబ్బయ్య, డి.నెం.10-1-100, కొత్త పేట, ఆర్.డి.ఓ ఆఫీస్ వెనుక వైపున, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా-523105.
3) శ్రీమతి దివి సౌభాగ్యం, భర్త. దివి వెంకట సుబ్బయ్య, డి.నెం.10-1-100, కొత్త పేట, ఆర్.డి.ఓ ఆఫీస్ వెనుక వైపున, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ, ప్రకాశం జిల్లా-523105.
4) శ్రీ గడ్డం మాలకొండయ్య, తండ్రి. నరసయ్య, డి.నెం.24-4-145, గడ్డంవారితోటలు, కందుకూరు, ప్రకాశం జిల్లా-523105

విషయము : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ (యాక్ట్ 54 ఆఫ్ 2002) క్రింద మీకు చెందిన ఆస్తిని విక్రయించుట

పై బ్యాంకు వారి ద్వారా 13(2) విభాగం క్రింద డిమాండ్ నోటీసు తేది.11.05.2021 న పంపినప్పటికీ మీరు బ్యాంకుకి చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనారు.

పై చట్ట పరిధిలో సంక్రమించిన అధికారాలతో, ఈ క్రింది ఆస్తిని 25.08.2021 న స్వాధీన పరచుకోవడమైనది.

ఆస్తులను స్వాధీనం చేసుకొన్నప్పటికీ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి మీరు బకాయి పడిన మొత్తం బకాయి సొమ్ము చెల్లించలేదు. అందువలన ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి 30 దినముల తర్వాత ఈ క్రింది ఆస్తులను బహిరంగ ఇ-వేలం ద్వారా ఈ క్రింది తెలిపిన రిజర్వు ధర కు విక్రయించుటకు ఆవశ్యకమైనది.

రిజర్వు ధర ఆస్తి నెం.1 కు రూ.30,86,000/-
ఆస్తి నెం.2 కు రూ.27,77,000/-

వేలం తేది, సమయం మరియు సర్వీస్ ప్రొవైడర్ వివరములు అమ్మకం ప్రకటన ద్వారా విడిగా జారీచేయబడును. మరియు అత్యధిక ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తిని విక్రయించబడును. ప్రైవేట్ అమ్మకం ద్వారా లేదా బ్యాంకుకు అంగీకారమైన నియమ & నిబంధనల ప్రకారం, ఇ-వేలం ద్వారా సదరు ఆస్తులు అమ్మబడును.

ప్రైవేట్ అమ్మకం లేదా కొటేషన్ పొందడం ద్వారా ఎవరైనా వ్యక్తులకు ఆస్తిని విక్రయించే ప్రతిపాదన మీకు ఏదైనా ఉన్నచో, ఆ విషయమును ప్రకటన స్వీకరించిన తేది నుండి 07 దినములలోగా మాకు తెలియపరచవలెను.

మీరు అట్లు తెలియపరచనిచో మీకు అటువంటి ప్రతిపాదన ఏది లేదని భావించి, పైన సూచించిన విధంగా ఇ-వేలం ద్వారా సదరు ఆస్తులు విక్రయించుటకు సిద్ధపడి తదుపరి చర్యలు తీసుకోబడును.

ఇంతేనా మీరు చెల్లించవలసిన బకాయి మొత్తంతో పాటు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతరత్రా వ్యయములు తేది.11.05.2021 న డిమాండ్ నోటీసులో సూచించబడిన బకాయి మొత్తం అమ్మకం కొరకు కొటేషన్లు లేదా టెండర్లు ఆహ్వానిస్తూ / బహిరంగ వేలం కొరకు ప్రకటన ప్రచురించిన తేదీన లేదా ఆలోగా పూర్తిగా చెల్లించినచో, ఇందు షెడ్యూలులో తెలిపిన ఆస్తులపై అమ్మకమునకు సంబంధించి తదుపరి చర్యలు తీసుకోబడవని ఇందుమూలముగా మీకు సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆస్తి నెం.1 : ప్రకాశం జిల్లా, కందుకూరు, వివేకానందపేట రోడ్డు, బాలాజీ కళ్యాణ మండపం యొక్క పడమర భాగము వైపుగా గల, దగ్గరలోని డి.నెం.11-2-15తో ఉన్న, సర్వే నెం. 574/1ఎ ప్రకారం, 2420.00 చ॥గ॥లు విస్తీర్ణంతో గల బహిరంగ నివాస ప్లాట్లు శ్రీ దివి వెంకట శేషయ్య, తండ్రి. దివి వెంకట సుబ్బయ్య, నివాసము కందుకూరు గారికి చెందిన ఆస్తి. హద్దులు : ఉత్తరం : తానికొండ గంగయ్య గారి భూమి, దక్షిణం : చనమల నారయ్య గారి భూమి, తూర్పు : పువ్వాడి అనసూయ గారి భూమి, పడమర : వివేకానంద పేట నుండి సర్కారు డొంక.

ఆస్తి రిజర్వు ధర : రూ.30,86,000/-

ఆస్తి నెం.2 : ప్రకాశం జిల్లా-523105, కందుకూరు టౌన్ & మున్సిపాలిటీ సందలి, వివేకానందపేట నుండి ప్రభుత్వ రోడ్డు, సర్వే నెం.592/1సి ప్రకారం, (మొత్తము 752.66 + 509.11=1261.77 చ॥గ॥లు అందలి) అవిభాజ్యమైన & నిర్దిష్టపరచని 43.33 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి నందు గల, "వెంకటాద్రి టవర్స్" అనే పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్ యొక్క మొదటి అంతస్తులో గల నివాసయోగ్యమైన ఫ్లాట్ నెం.103, మొత్తము బిల్టప్ ఏరియా 824 చ॥అ॥లుతో ఉన్న ఫ్లాట్ నెం.103 యొక్క ఆస్తి. హద్దులు : ఉత్తరం : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై

ఐటమ్ నెం.1 : 752.66 చ॥గ॥లు (అమ్మకము దస్తావేజు నెం.3678/2011) ఉత్తరం : మున్సిపాలిటీ రోడ్డు-138 అ॥లు, దక్షిణం : గంగవరపు వెంకట రవికుమార్ గారి నుండి కొనుగోలు చేసిన స్థలము-143 అ॥ తూర్పు : వివేకానందపేట రోడ్డు-46.9 అ॥లు, పడమర : రోడ్డు-49.6 అ॥లు.

ఐటమ్ నెం.2 : 509.11 చ॥గ॥లు (అమ్మకము దస్తావేజు నెం.3679/2011) ఉత్తరం : మారుతి ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ నుండి కొనుగోలు చేసిన స్థలము-142 అ॥లు, దక్షిణం : ఉదర కొండయ్య యొక్క ప్రహరీ గోడ-144 అ॥లు తూర్పు : వివేకానందపేట రోడ్డు-31 అ॥లు, పడమర : రోడ్డు-33 అ॥లు.

ఆస్తి రిజర్వు ధర : రూ.27,77,000/-

సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కందుకూరు-2 బ్రాంచ్